ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి

3 మహబూబాబాద్

గురువారం 3 అక్టోబరు 2024





ఇటుకాల నిర్మల, సోలెంక రమ, లక్ష్మి (ఫైల్)

పొలం పనులు చేస్తుండగా పిడుగుల వర్షం

ఉమ్మడి జిల్లాలో రెండు ఘటనల్లో ముగ్గురు మహిళల మృతి

- చౌళ్లపల్లిలో ఇద్దరు వ్యవసాయ కూలీలు కన్నుమూత.. పేద కుటుంబాల్లో విషాదం
- భూపాలపల్లి జిల్లా రంగయ్యపల్లిలో మహిళా రైతు బలి
- కొత్తగూడ మండలంలో ఒకరికి అస్వస్థత

వివరాలు 5లో..

పూల జాతర షురూ

మొదలైన బతుకమ్మ సంబురాలు

- సందడిగా మారిన ఆలయ ప్రాంగణాలు, చెరువులు
- ఉత్సాహంగా పాల్గొన్న పిల్లలు, యువతులు, మహిళలు
- వర్షంతో స్వల్ప అంతరాయం



మహబూబాబాద్ గౌతమీ జూనియర్ కళాశాల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు- సంధ్యారాణి దంపతులు



జిల్లా కేంద్రంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



మహబూబాబాద్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 2 : మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా బుధవారం తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్న ప్రజలు అదే ఉత్సాహంతో ప్రస్తుతం బతుకమ్మ వేడుకలను కూడా మహిళలు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో జరుపుకుంటున్న బతుకమ్మ వేడుకలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో వేడుకలు ముగుస్తాయి. ఆరో రోజు అలిగిన బతుకమ్మ మినహా ఎనిమిది రోజుల పాటు మహిళలు బతుకమ్మ సంబురాలను ఉత్సాహంగా జరుపుకుంటారు. తొలిరోజు తంగేడు, బంతి, చామంతి, గునుగు, సీతజడ, తామర, అల్లి, టేకు పూలతో బతుకమ్మను పేర్చిన మహిళలు పసుపుతో తయారు చేసిన గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సాయంత్రం బతుకమ్మలను తీసుకొని ఆలయాలు, చెరువుల వద్దకు చేరుకున్నారు. బతుకమ్మ కోలాటాల అనంతరం ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి, శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణం, శ్రీరామాలయం, శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయం, శ్రీభక్త మార్కండేయ దేవాలయాలతో పాటు పట్టణంలోని వివిధ కూడళ్లు, కాలనీల్లో మహిళలు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని అన్ని దేవాలయాల వద్ద మునిసిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి నేతృత్వంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మునిసిపల్ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. గౌతమి జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు-సంధ్యారాణి దంపతులు పాల్గొని వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ్‌కుమార్, అధ్యాపకులు శ్రీరాం, భాస్కర్, రవి, విద్యార్థినులు పాల్గొన్నారు.



బతుకమ్మతో గూడూరు మాజీ ఎంపీపీ బానోత్ సుజాతమోతిలాల్



తొర్రూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



మహబూబాబాద్‌లో బతుకమ్మలతో మహిళలు



మహబూబాబాద్‌లో బతుకమ్మలతో వస్తున్న మహిళలు



తొర్రూరులో పెద్ద బతుకమ్మతో మైత్రి సొసైటీ సభ్యులు



ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ఐటీడీఏ పీవో

పొగుళ్లపల్లి 'ఏకలవ్య'ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

- అత్యుత్తమమైన విద్యనందించాలని అధికారులకు సూచన
- హాజరైన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా
- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు



ఏకలవ్య పాఠశాల ప్రారంభంలో వర్చువల్‌గా మాట్లాడుతున్న పీఎం మోదీ

వివరాలు 5లో..

డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 2: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఫాతిమా హైస్కూల్‌లో టీచర్స్ రిక్రూమెంట్‌కు సంబంధించిన డైరెక్టర్ విడుదల చేసిన ప్రకారం బుధవారం 1:3 ప్రకారం డీఎస్సీ అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించినట్లు డీఈవో రాజేశ్వర్ తెలిపారు. ఎస్‌జీటీ అభ్యర్థులు 698 మందికి గాను మొదటి రోజు198 మంది సర్టిఫికెట్లను పరిశీలించామని ఈ రోజు వెరిఫికేషన్‌కు రాని అభ్యర్థులకు గురువారంనకు అవకాశం కలిపిస్తున్నట్లు తెలిపారు. వెరిఫికేషన్‌కు హాజరయ్యే ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులు ఒరిజినల్‌తో పాటు అటస్టేడ్ చేయించిన రెండు సెట్ల జిరాక్స్‌తో వచ్చి వెరిఫికేషన్ అధికారికి సమర్పించాలని సూచించారు. వెరిఫికేషన్ కోసం 20 టీమ్‌లు పాల్గొంటున్నాయని, వెరిఫికేషన్‌కు 5వ తేదీ వరకు అవకాశం ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఈజీఈ మందుల శ్రీరాముల, సూపరిండెంట్ ఉమామహేశ్వర్, డీఎస్‌వో అప్పారావు, అజాద్ చంద్రశేఖర్, విజయకుమారి, సంతోష్, హరిత, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు



మహబూబాబాద్ ఫాతిమా స్కూల్‌లో డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలిస్తున్న విద్యాశాఖ అధికారులు

కేటీఆర్, హరీశ్‌రావును కలిసిన రెడ్యానాయక్

మరిపెడ, అక్టోబరు 2: బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావును బుధవారం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. డోర్నకల్ నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై రెడ్యా వారితో చర్చించారు. రెడ్యానాయక్ వెంట ఆయన తనయుడు రాజేంద్రప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు అయూబ్ ఉన్నారు.



కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

గాంధీ జయంతి రోజు విచ్చలవిడి జంతు వధ

పెద్దల పండుగ రావడంతో మద్యం, మాంసం విక్రయాలు

వివరాలు 5లో..

జిల్లాలో మోస్తరు వర్షం

- బతుకమ్మ వేడుకలకు ఆటంకం

మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబరు 2 : జిల్లాలో బుధవారం సాయంత్రం పలు మండలాల్లో ఓ మోస్తారు వర్షం కురిసింది. మొదటి రోజే బతుకమ్మ బయలుదేరే ముందే దట్టమైన మబ్బులు కమ్మి ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో బలమైన గాలులు వీయడంతో బతుకమ్మ వేడుకలకు కొంత మేర ఆటంకం కలిగింది. దీంతో గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చాలా మంది మహిళలు ఇంటి వద్దనే ఉండగా కొంతమంది మహిళలు మాత్రం సాయంత్రం 6 గంటల తర్వాత బతుకమ్మ వేడుకలకు వెళ్లారు. మహిళలు ఆనందంగా బతుకమ్మలను పేర్చి తీసుకువెళ్లే సమయంలో వర్షం కురియడం, కరెంట్ పోవడంతో మహిళల్లో కొంత నిరుత్సాహం చోటు చేసుకుంది. మరిపెడ, కురవి, కొత్తగూడ, తొర్రూరు, నెల్లికుదురు, నర్సింహులపేట, దంతాలపల్లి, ఇనుగుర్తి మండలాల్లో ఓ మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. కేసముద్రం, డోర్నకల్, గార్ల, పెద్దవంగర, మహబూబాబాద్ మండలాల్లో బలమైన గాలులు వీయడంతో పాటు చిరుజల్లులు కురియడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో పలువురు ఆందోళనకు గురయ్యారు.

నరేశ్‌రెడ్డి కుటుంబ సభ్యులకు సీఎం పరామర్శ



మరిపెడ, అక్టోబరు 2: మహబూబాబాద్ జిల్లా సీనియర్ రాజకీయ నాయకుడు నూకల నరేశ్‌రెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి ఆస్పత్రికి వెళ్లి నరేశ్‌రెడ్డిని పరామర్శించారు. నరేశ్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. త్వర గా కోలుకోవాలని ఆకాంక్షించారు. సీఎం వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్ తదితరులు ఉన్నారు.

మహాత్ముడికి ఘన నివాళి

గాంధీ జయంతిలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 2: మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మానుకోట పట్టణంలోని గాంధీపార్కులో ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అదనపు కలెక్టర్లు ఎం.డేవిడ్, లెనిన్‌వత్సల్ టొప్పో, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఆర్డీవో అలివేలు, మునిసిపల్ కమిషనర్ నోముల రవీందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ.. దేశ ప్రజలందరిని ఒక్కతాటిపైకి తీసుకువచ్చి అహింసా పద్ధతిలో బ్రిటీష్‌వారితో పోరాడి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్, మునిసిపల్ కార్యాలయంలో చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలో గాంధీజీ విగ్రహానికి మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీజీ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ప్రారంభించి మాట్లాడారు. మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఎస్ఆర్ఎంవో బానోత్ జగదీష్, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో స్వాతంత్ర్య సమరయోధుల సంఘం, స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘాల ఆధ్వర్యంలో, ఉషోదయ వాకర్స్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మానుకోట పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు, ప్రేమ్‌చంద్‌వ్యాస్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో గూడూరు నాగేశ్వర్‌రావు, వద్దుల సురేందర్‌రెడ్డి, వాసవి క్లబ్ మహబూబాబాద్‌హోం, వాసవిక్లబ్ వనిత ఆధ్వర్యంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో నిర్వహించిన వేడుకల్లో రజనీకుమార్, రాధాకృష్ణ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్‌లో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, మహబూబాబాద్ మునిసిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి



కలెక్టరేట్‌లో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30,9.45,12.15,12.25,12.30,12.45,1.00,3.30,3.45,3.45,4.00,4.15,6.45,7.00,7.05,7.15,7.30,10.00,10.05,10.25,10.30,10.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30,10.00,11.35,11.55,12.10,2.55,3.20,3.50,4.10,6.15
జిఎస్ఎమ్ - మదీనగూడ 8.00,8.20,8.40,10.45,11.15,11.35,11.55,12.15,2.20,2.50,3.10,3.30,3.50,5.55,6.25,6.45,7.05,7.25,9.30,10.00,10.20,10.30,10.40,11.00
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 8.40,9.00,9.40,11.15,12.15,12.40,2.20,2.50,3.50,5.55,6.25,7.00,7.25,9.30,10.00,10.30,11.00 హిందీ: 9.00,6.55,10.40
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినిమాస్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినిమాస్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినీటౌన్ - మియాపూర్ 8.20,10.00,11.50,3.20,4.20

హిందీ వెర్షన్

MASS JATHARA



వరంగల్ | నిజామాబాద్ | ఆదిలాబాద్ | మహబూబ్‌నగర్ | మెదక్ | ఖమ్మం | కరీంనగర్ | నల్గొండ | రంగారెడ్డి | రాయచూర్

నవీన్‌రాజ్‌కు గన్‌మెన్స్ తొలగింపు

హనుమకొండ టౌన్, అక్టోబర్ 2: కొండా దంపతుల ప్రధాన అనుచరుడు నవీన్‌రాజ్‌కు గన్‌మెన్స్ తొలగిస్తూ సీపీ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. కొంతకాలంగా పలు వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన నవీన్‌రాజ్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ క్రమంలో వరంగల్ ఇస్లామియా కళాశాల వద్ద మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో హనుమకొండ ఇన్‌స్పెక్టర్ వై.సతీష్‌తో నవీన్‌రాజ్ గొడవపడ్డాడు. అంతకు ముందు కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశాల్లో ఎలాంటి ప్రొటోకాల్ లేకున్నా ఏసీపీ, సీఐలతో సెల్యూట్ చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో సొంత పార్టీ నాయకులతో పాటు పలువురి నుంచి పోలీసులకు ఫిర్యాదులు అందడంతో నవీన్‌రాజ్‌కు కేటాయించిన గన్‌మెన్స్‌ను తొలగిస్తూ సీపీ నిర్ణయం తీసుకున్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am


SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619

రేపే బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

రేపే బ్రహ్మాండమైన విడుదల



(150/- 100/- 50/-)

శాంతి 70ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00	ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.15,6.15	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 2.15,9.15	తారకరామ కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00

ALL MULTIPLEX RATES (200/- 250/-)

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.45,7.55,11.10	సినీటౌన్ - మియాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.45,12.45,4.35,7.30,10.45	సుధా - శాలిబండ 10.30,2.30,4.50,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.10,4.40,7.50,11.05	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.05,1.10,4.15,7.25,10.30	మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.30,7.45,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.40,4.35,7.30,10.45	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 11.00,1.00,4.00,10.45
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్		స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,10.30
గలేరియా - పంజాగుట్ట		
ఐకాన్ - హైటెక్‌సిటీ		

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

అంజలి ఎ/సి - సికింద్రాబాద్ (ఒక రోజు మాత్రమే)
11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	4.15pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	1.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	7.30pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్	7.50pm
INOX జిఎస్ఎమ్ - మదీనాగూడ	10.30am
INOX నెక్లెస్ సత్వ - కావాడిగూడ	10.40am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	7.20pm
సినీ ప్లానెట్ - కొంపల్లి	4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా	10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్	2.00pm
మీరజ్ సినిమాస్ - చందానగర్	2.00pm
టివోలి - సికింద్రాబాద్	4.35pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	2.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్	10.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎం.పి మాల్ - కాచిగూడ	సినీటౌన్ - మియాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట	మంత్రామాల్ - అత్తాపూర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	సుధా - శాలిబండ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిజమ్‌మాల్ - గచ్చిబౌలి	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	శివరంగ - దిల్‌సుఖ్‌నగర్

BGM STUDIO RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.50pm	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.35pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.15pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.50pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.50pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.00am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 6.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 2.15pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.55pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 4.50pm	

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

వర్సిటీ భూకబ్జాలపై మరో ముగ్గురు ఉద్యోగులు ఔట్

కేయూ క్యాంపస్, అక్టోబరు 2: కాకతీయ యూనివర్సిటీ భూ కబ్జాల ఆరోపణలపై వర్సిటీ అధికారులు బుధవారం మరో ముగ్గురు ఉద్యోగులపై చర్యలకు దిగారు. వర్సిటీలో ఉద్యోగం చేస్తూ వర్సిటీ భూముల్లోనే అక్రమంగా ఉంటున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా రెవెన్యూ, మున్సిపల్, విజిలెన్స్ అండ్ మున్సిపల్ జాయింట్ యాక్షన్ కమిటీ తాజాగా వర్సిటీ భూముల్లో రీ సర్వే చేపట్టింది. ఈ తాజా సర్వేలో వచ్చిన సమాచారం మేరకు ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ సూచనలకు అనుగుణంగా వర్సిటీలో శాశ్వత ఉద్యోగులైన ఇద్దరితో పాటు మరో కాంట్రాక్టు ఉద్యోగిని విధుల్లోంచి టర్మినెట్ చేస్తూ ఉత్వర్వులు వెలువరించారు. వేటుకు గురైన వర్సిటీ శాశ్వత ఉద్యోగులైన బయో కెమిస్ట్రీ విభాగంలో ల్యాబ్ అటెండర్ బుచ్చయ్య, పబ్లికేషన్ సెల్ ఉద్యోగి ఎల్లస్వామిలను విధుల్లోంచి సస్పెండ్ చేశారు. అలాగే కేయూ ఎన్‌ఎస్‌ఎస్ విభాగంలో డ్రైవర్‌గా కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న యాదగిరిని ఉద్యోగంలోంచి టర్మినెట్ చేస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

విద్యుదాఘాతంతో తాటి చెట్టు దగ్ధం

వేలేరు, అక్టోబరు 2: వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలో బుధవారం వీచిన బలమైన ఈదురు గాలులకు గ్రామ శివారులో విద్యుత్ వైర్లు ఒకదానికొకటి తగిలాయి. దీంతో సమీపంలోని తాటి చెట్టుపై ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సమీప ప్రజలు భయభ్రాంతులకు గురైయ్యారు. విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రమాదం చోటు చేసుకుందని గ్రామస్థులు ఆరోపించారు. వెంటనే విద్యుత్ లూజ్‌వైర్లను మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.

'లార్డ్'కు ఉత్తమ స్వచ్ఛంద సంస్థ అవార్డు


అవార్డు అందుకుంటున్న సంస్థ నిర్వాహకుడు డాక్టర్ నారగాని నరేష్‌గౌడ్

బాలసముద్రం, అక్టోబరు 2: లార్డ్ సంస్థకు రాష్ట్ర ఉత్తమ స్వచ్ఛంద సంస్థ అవార్డును అందించినట్లు సంస్థ నిర్వాహకుడు డాక్టర్ నారగాని నరేష్‌గౌడ్ బుధవారం తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రభుత్వం వికలాంగులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశిష్టసేవలు అందిస్తున్న సంస్థలు, వ్యక్తులకు ఉత్తమ పురస్కార, ఉత్తమ స్వచ్ఛంద సంస్థ అవార్డులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా అవార్డులను, ప్రశంసాపత్రాలను అందించి శాలువాతో సత్కరించి రూ.5వేలు నగదు బహుమతిని అందించినట్లు తెలిపారు.

పొలం పనులు చేస్తుండగా పిడుగుల వర్షం

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు ఘటనల్లో ముగ్గురు మహిళల మృతి


మొండ్రాయిగూడెంలో అస్వస్థతకు గురైన బాలు


రేగొండ మండలం రంగయ్యపల్లికి చెందిన లక్ష్మి(ఫైల్)


చౌళ్లపల్లికి చెందిన నిర్మల, రమ మృతదేహాలు

ఆత్మకూరు / రేగొండ/ కొత్తగూడ, అక్టోబరు 2 : వారంతా పొలం పనులు చేసుకుంటున్నారు. ఉదయం నుంచి ఎండగా ఉన్న వాతావరణం కాస్తా ఒక్కసారిగా మారిపోయింది. అప్పటి వరకు ఎండ, ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం మొదలైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలుచోట్ల పిడుగులు కూడా పడ్డాయి. దాంతో హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం చౌళ్లపల్లిలో ఇద్దరు వ్యవసాయ మహిళా కూలీలు, భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగయ్యపల్లిలో ఓ మహిళా రైతు మృతి చెందారు. ఇక మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మొండ్రాయిగూడెం తండాలో ఓ ఇంటి సమీపంలో పిడుగు పడి ఓ వ్యక్తి అస్వస్థతకు గురయ్యాడు. ఈ ఘటనలకు సంబంధించిన వివరాలివీ.. ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి గ్రామానికి చెందిన ఇటుకాలపల్లి నిర్మల(51), సోలంకె రమ(45) అనే ఇద్దరు మహిళలు వ్యవసాయ కూలీ పనులకు వెళుతుంటారు. రోజూలాగే బుధవారం కూడా గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో పనిచేసేందుకు మరో ముగ్గురు మహిళలతో కలిసి వెళ్లారు. వారంతా పొలం పనులు చేస్తుండగా బుధవారం సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం మొదలైంది. దీంతో ఆ ఐదుగురుకూలీల్లో నిర్మల, రమ తమకు దగ్గరలో ఉన్న చెట్టుకిందికి వెళ్లారు. అదే సమయంలో చెట్టుపై పిడుగు పడడంతో వారిద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మిగతా ముగ్గురు భయాందోళకుగురై పొలం నుంచి పరుగుపెట్టారు. విషయాన్ని గ్రామస్థులకు తెలుపగా వారు అక్కడికి చేరుకుని మృతదేహాలను పరిశీలించి పోలీసులు సమాచారం ఇచ్చారు. అయితే దసరా పండుగ ఖర్చులకు అవసరమొస్తాయని కూలీ పనులకు వెళ్లిన ఆ ఇద్దరు మహిళలు మృతి చెందడంతో చౌళ్లపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల్లో ఒకరైన నిర్మలకు భర్త రాజేందర్ వివాహితులైన ముగ్గురు కూతుళ్లున్నారు. మరో మృతురాలు రమకు భర్త మహేందర్, ఇద్దరు కుమారులున్నారు. ఆత్మకూరు ఎస్ఐ పరమేశ్వర్ ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్నారు. అలాగే భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని రంగయ్యపల్లిలో గ్రామానికి చెందిన కారట్లపల్లి లక్ష్మి(45) తనసొంత మిరప తోటకు ఎరువు చల్లేందుకకని బుధవారం మధ్యాహ్న సమయంలో వెళ్లింది. సరిగ్గా అదే సమయంలో ఉరుములు, మెరుపులతో వర్షం కురిసి.. పిడుగుపడటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త నగేశ్, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం తరపున సాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మి తదితరులు కూడా లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని మొండ్రాయిగూడెం తండాకు చెందిన బానోత్ బాలు ఇంటి సమీపంలో పిడుగుపడింది. ఆ తీవ్రతకు బాలు అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాలును తొలుత కొత్తగూడలోని పీహెచ్‌సీకి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నర్సంపేట ఆస్పత్రికి తరలించారు.


నగరంలోని ఓ రెస్టారెంట్‌లో మాంసాహార భోజన విక్రయాలు

గాంధీజయంతి రోజు విచ్చలవిడి జంతు వధ

పెద్దల పండుగ రావడంతో మద్యం, మాంసం విక్రయాలు

హనుమకొండ, అక్టోబర్ 2 (ఆంధ్రజ్యోతి): గాంధీ జయంతి రోజు మాంసం, మద్యం విక్రయాలు నిషేధం. కానీ ఇదే రోజు పితృఅమావాస్య రావడంతో మద్యం, మాంసం విక్రయాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. వరంగల్ నగరంలో గాంధీ జయంతి రోజు మాంసం విక్రయాలు జోరుగా సాగాయి. పలు చోట్ల మాంసం విక్రయదారులు మటన్, చికెన్‌ను నిర్భయంగా విక్రయిస్తుండడం కనిపించింది. హోటళ్లలో మటన్, చికెన్ బిర్యానీ విక్రయించారు. సాధారణంగా గాంధీ జయంతి రోజు జంతు వధ నిషేధం. మాంసం దుకాణాలు తెరవవద్దు. మద్యం షాపులు సైతం బంద్ పాటించాలి. కానీ వ్యాపారులు దీనిని లెక్క చేయలేదు. రోడ్డు పక్కనే బాహాటంగా అమ్ముతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు చూసీచూడనట్టు వెళ్లిపోయారు. మద్యం విక్రయాలు సాగుతున్నా ఎక్సైజ్ అధికారులు పెద్దగా పట్టించుకోలేదు. అహింసను ఆయుధంగా చేసుకొని స్వతంత్రం తెచ్చిన మహాత్ముడి జయంతి రోజునే ఇలాంటి అపచారం జరగడం పట్ల గాంధేయవాదులు ఆవేదన చెందుతున్నారు.

గాంధీ జయంతి.. మహాలయ అమావాస్య..

ఈ సారి గాంధీ జయంతి రోజే పితృదేవతలకు పిండ ప్రదానాలు చేసే పెద్దల పండుగ మహాలయ అమావాస్య రావడంతో పెద్ద చిక్కొచ్చి పడింది. పెద్దల పండుగ అంటేనే మద్యం, మాంసం ఉంటాయి. స్వర్గస్తులైన పెద్దలకు అవి రెండు నైవేద్యంగా సమర్పించి, ఆపై తాము పుచ్చుకుంటారు. కానీ గాంధీ జయంతి రోజు మద్యం, మాంసం విక్రయాలపై నిషేధం ఉండడంతో చిక్కొచ్చి పడింది. అయినా మార్కెట్‌లో డిమాండ్‌ను బట్టి మద్యం, మాంసం వ్యాపారులు విక్రయాల వైపే మొగ్గు చూపారు. సాధారణ రోజుల కన్నా ఈ రోజు ఎక్కువ అమ్మకాలు జరుగుతాయి కనుక బిజినెస్ ఎందుకు పోగొట్టుకోవాలనుకుని నిషేధం ఉన్నా.. నిశ్చింతంగా తమ వ్యాపారాలు కొనసాగించారు.

బెల్టుషాపులపై టాస్క్‌ఫోర్స్ దాడులు

హనుమకొండ టౌన్, అక్టోబర్ 2: గాంధీ జయంతి సందర్భంగా వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్స్ మూసివేయడంతో నగర శివార్లలో బెల్టు షాపులు జోరుగా విక్రయాలు జరిపాయి. ముందురోజే వైన్ షాపుల నుంచి పెట్టెల కొద్దీ మద్యాన్ని బెల్టుషాపు నిర్వాహకులు తరలించి నిల్వపెట్టుకొని అధిక ధరలకు విక్రయించారు. విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందడంతో కమిషనరేట్‌లోని మిల్స్‌కాలనీ, కేయూసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బెల్టు షాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు జరిపి లక్షల విలువైన వివిధ రకాల బ్రాండ్‌ల మద్యాన్ని పట్టుకొని సీజ్‌చేశారు. కేయూసీ పీఎస్ పరిధిలోని నిరూప్‌నగర్ తండాలో ఆడెపు రమాదేవి బెల్టుషాపు నుంచి రూ.54,600 విలువ చేసే మద్యం, భూక్య లైలు నుంచి రూ.50,590 విలువ చేసే మద్యం, మిల్స్‌కాలనీ పీఎస్ పరిధిలోని శాకాసికుంటలోని ఎనగందుల లలిత, ఎం.డి. సలీంల నుంచి రూ.38,200 విలువ చేసే మద్యంను పట్టుకొని సీజ్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్స్ సార్ల రాజు, ఆర్ఎస్సై భానుప్రకాశ్ పాల్గొన్నారు.

ప్రారంభమైన డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన


అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన చేస్తున్న దృశ్యం

వరంగల్ ఎడ్యుకేషన్, అక్టోబరు 2: డీఎస్సీ-2024లో అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ఎట్టకేలకు బుధవారం నుంచి హనుమకొండలోని సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైంది. మంగళవారం నుంచే ప్రారంభం కావాల్సిన సర్టిఫికెట్ల పరిశీలన.. 1:3 ప్రాతిపదికన రావాల్సిన అభ్యర్థుల మెరిట్ లిస్టులు బుధవారం ఉదయం రావడంతో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు మార్గం సుగమం కావడంతో పరిశీలనను విద్యాశాఖాధికారులు ప్రారంభించారు. 10 బృందాలను ఏర్పాటు చేసి సర్టిఫికెట్ల పరిశీలనను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు డీఈవో డి.వాసంతి తెలిపారు. సర్టిఫికెట్ల పరిశీలనలో ఎలాంటి తప్పులు దొర్లకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నట్లు వాసంతి తెలిపారు. అభ్యర్థుల సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు. అన్ని కౌంటర్ల వద్దకు వెళ్లి ఆమె పరిశీలన తీరును చూశారు. మొదటి రోజు 72 తెలుగు మీడియం, 10 ఉర్దూ మీడియం మొత్తం 82 ఎస్జీటీ పోస్టులకుగాను 1:3 ప్రాతిపదికన 206 మంది అభ్యర్థులను సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు పిలిచామన్నారు. అయితే 9 ఉర్దూ మీడియం ఎస్జీటీ పోస్టులకు 10 మంది అభ్యర్థులు మాత్రమే ఉండటం విశేషం. వెరిఫికేషన్ ప్రక్రియ రాత్రి వరకు కొనసాగింది. కాగా, విద్యుత్ అంతరాయం, వర్షంతో కొద్దిసేపు సర్టిఫికెట్ల పరిశీలనలో అంతరాయం ఏర్పడింది.

వసతులు కల్పించని అధికారులు

పెద్ద సంఖ్యలో సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరైన అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు పరిశీలన కేంద్రంలో కనీస వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు చెట్ల కిందనే సేద తీరుతూ కనిపించారు. పరిశీలన కేంద్రంలో కనీసం టెంట్లు, మంచినీటి సౌకర్యాలు, అభ్యర్థులు వేచి ఉండేందుకు కుర్చీలు ఏర్పాటు చేయలేదు. చంటి పాపల తల్లులు సైతం చెట్ల నీడనే సేదతీరారు. సర్టిఫికెట్ల పరిశీలన కేంద్రంలో కనీస వసతులైన తాగునీరు, కుర్చీలు, నీడనిచ్చే టెంట్లు ఏర్పాటు చేయాలని వారు అధికారులను కోరుతున్నారు.


దుర్గమాత విగ్రహంతో నిర్వాహకులు

కొత్తవాడలో 14 అడుగుల దుర్గమాత విగ్రహం

హనుమకొండ, అక్టోబర్ 2 (ఆంధ్రజ్యోతి): వరంగల్ కొత్తవాడలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొలిసారి 14 అడుగుల ఎత్తైన దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నారు. కొత్తవాడలోని వారాహి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కాంట్రాక్టర్ బత్తిని భరత్ చంద్ర కొత్త రాజమండ్రి నుంచి ప్రత్యేకంగా తెప్పించి ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం రాజమండ్రితో పాటు స్థానిక పోచ మ్మమైదాన్ ప్రాంతానికి చెందిన కళాకారులు రకరకాల దేవతల వేషధారణలతో ముందు నడవగా, ఆ విగ్రహాన్ని ఊరేగింపుగా వారాహి కార్యాలయానికి తీసుకువచ్చారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ దుర్గమాత ఉత్సవాల్లో భాగంగా ప్రతీరోజు హోమం, ఇతర పూజాకార్యక్రమాలను నిర్వహించనున్నట్టు భరత్ చంద్ర తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు తంగెళ్లపల్లి సాయి, నరేష్, సాగర్, వెంకటేశ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీలో ఏఆర్ అశోక్‌బాబు హల్‌చల్

రిజిస్ట్రార్ మల్లారెడ్డితో వాగ్వాదం ● తనకేదైనా అయితే బాధ్యత మీదేనంటూ ఆగ్రహం ● వర్సిటీ భూమిలో తాను ఇల్లు కట్టుకోలేదని వివరణ


రిజిస్ట్రార్ మల్లారెడ్డితో వాగ్వాదానికి దిగిన ఏఆర్ అశోక్‌బాబు (చేతిలో కవర్ పట్టుకున్న వ్యక్తి)

కేయూ క్యాంపస్, అక్టోబరు 2: ఆర్ట్స్ కళాశాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్‌బాబు కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనంలో బుధవారం హల్ చల్ చేశారు. వర్సిటీలో ఉన్నత పదవిలో కొనసాగుతున్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్‌బాబు వ్యవహరించిన తీరుపై ఇతర ప్రొఫెసర్లు, వర్సిటీ బోధనేతర ఉద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే..

వర్సిటీకి చెందిన సర్వే నెంబర్ 219లో అశోక్‌బాబు అక్రమంగా ఇల్లు నిర్మించుకున్నారని రెవెన్యూ, మున్సిపల్ శాఖలతో పాటు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ బృందం సర్వే చేసి నిగ్గు తేల్చింది. సర్వేలో అశోక్‌బాబు ఇంటితోపాటు బీసీ కాలనీలోని పలువురి ఇండ్లను కూల్చివేసేందుకు అధికారులు సన్నద్ధం అయ్యారు. ఈ నేపథ్యంలో వర్సిటీలో తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని వర్సిటీ ఉన్నతాధికారులను విమర్శిస్తూ అశోక్‌బాబు సోషల్ మీడియాలో పోస్టులు చేశారు. దీనిపై రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి.. మూడు రోజుల కిందట అశోక్‌బాబుకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన అశోక్‌బాబు.. వర్సిటీ పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన గాంధీ జయంతి కార్యక్రమంలో రిజిస్ట్రార్ మల్లారెడ్డితో వాగ్వాదానికి దిగారు. పరిపాలన భవనం కారిడార్‌లో అశోక్‌బాబు ఒక్కసారిగా పెద్ద అరుపులతో కేకలు వేస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డితో గొడవకు దిగారు. దీంతో పక్కనే ఉన్న వర్సిటీ పరిపాలన అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది అశోక్‌బాబును వారించేందుకు ప్రయత్నించినప్పటికీ వినలేదు. 'నాకేమైనా అయితే మీదే బాధ్యత..' అంటూ మల్లారెడ్డిపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా తన చేతిలోని ప్లాస్టిక్ కవర్‌లో తెచ్చుకున్న పత్రాలను చూపిస్తూ రిజిస్ట్రార్‌ను ప్రశ్నించారు. వర్సిటీకి చెందిన పాత డైరీలోని ఉన్న వర్సిటీ మ్యాప్ చూపిస్తూ.. వర్సిటీ ఆవల తాను ఇల్లు నిర్మించుకున్నానంటూ చెప్పే ప్రయత్నం చేశారు.

కాగా, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా విధుల్లో ఉండి ఇలా ప్రవర్తించడం సరికాదని, ఏదైనా ఉంటే కాగితంపై రాసి ఇవ్వాలని రిజిస్ట్రార్ మల్లారెడ్డి అశోక్‌బాబుకు సూచించినప్పటికీ పట్టించుకోకుండా వాగ్వాదానికి దిగటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ గొడవపై రిజిస్ట్రార్ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సన్నివేశం వీడియోలు వర్సిటీ వాట్సాప్ గ్రూపుల్లో వైరల్‌గా మారాయి.

అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్‌బాబుపై వేటు

ఉత్తర్వులు జారీ చేసిన రిజిస్ట్రార్ మల్లారెడ్డి



కేయూ సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్ బాబును సస్పెండ్ చేస్తూ బుధవారం కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం కేయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ సూచనల మేరకు అశోక్‌బాబుపై వేటు వేసినట్లు ప్రకటిం చారు. వర్సిటీ భూమిలో తన ఇల్లు నిర్మాణంపై వర్సిటీకి తప్పుడు సమాచారం ఇవ్వడం, తన మొబైల్‌లో వర్సిటీని, ప్రభుత్వ అధికారులను కించపరుస్తూ ప్రకటనలు చేయ డాన్ని వర్సిటీ అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. ఇటీవల సెప్టెంబరు 29, 2024న జరిగిన వర్సిటీ భూ సర్వేపై వర్సిటీ అధికారులకు కించపరిచారు. అసభ్యకరంగా, క్రమశిక్షణా రాహిత్యంగా వ్యవహరించారని సస్పెన్షన్ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఇటీవల వర్సిటీ అధికారులు జారీ చేసిన షోకాజ్ నోటీసుకు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వలేదని, అలాగే ఉద్దేశపూర్వ కంగా తప్పుడు సమాచారం ఇచ్చారని వెల్లడించారు. తాజాగా బుధ వారం వర్సిటీలో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో గందరగోళం సృష్టించారని పేర్కొన్నారు. వర్సిటీ ఉద్యోగుల నిబంధనలు, సీసీఏ రూల్స్ మేరకు అశోక్‌బాబుపై సస్పెన్షన్ వేటు వేసినట్లు రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులలో స్పష్టం చేశారు

గంజాయి తరలిస్తున్న విద్యార్థిపై కేసు

బాలసముద్రం, అక్టోబరు 2: గంజాయిని తరలిస్తూ డిగ్రీ చదువుతున్న విద్యార్థి పట్టుబడిన సంఘటన బుధవారం సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఎస్సై రామారావు వెల్లడించారు. హనుమకొండకు చెందిన రాపోలు సాయికుమార్ నర్సంపేటలోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ ఫైనలియర్ చదువుతున్నాడు. సాయి చిన్నతనంలో తండ్రి మరణించగా, తల్లి హైదరాబాద్‌లో నివసిస్తోంది. సాయి తరుచూ తల్లి వద్దకు వెళ్లి వస్తున్న క్రమంలో అక్కడి వారితో ఏర్పడిన పరిచయంతో గంజాయికి అలవాటుపడ్డాడు. ఈక్రమంలో బుధవారం సుబేదారి ఎస్సై రామారావు తన సిబ్బందితో కలిసి ప్రకాష్‌రెడ్డిపేట వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా సాయికుమార్ అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించగా అతడి వద్ద 230గ్రాముల గంజాయి లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. సాయికుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు. అతడి వాహనాన్ని, సెల్‌ఫోన్‌ను సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తనిఖీల్లో పోలీసులు హేమలత, పి.రవికుమార్, రియాజ్ హుస్సేన్, ఎండీ.లియాఖత్ అలీ పాల్గొన్నారు.

పొగుళ్లపల్లి 'ఏకలవ్య'ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

● అత్యుత్తమమైన విద్యనందించాలని అధికారులకు సూచన ● హాజరైన మానుకోట కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా ● ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు


ఏకలవ్య పాఠశాల ప్రారంభంలో వర్చువల్‌గా మాట్లాడుతున్న పీఎం


ఏకలవ్య పాఠశాల ప్రారంభంలో పీఎం మోదీ ప్రసంగాన్ని వింటున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, పీవో చిత్రా మిశ్రా

కొత్తగూడ, అక్టోబరు 2: మహబూబాబాద్ జిల్లా కొత్తగూ డ మండలం పొగుళ్లపల్లిలోని ఏకలవ్య మోడల్ బాలుర, బాలికల గురుకుల పాఠశాలను బుధవారం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. జార్ఖండ్ రాష్ట్రం నుంచి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఏకలవ్య పాఠశాలల ద్వారా విద్యార్థులకు అత్యుత్తమమైన విద్యనందించాలని జిల్లా అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా మాట్లాడుతూ.. రూ.40కోట్లతో అత్యున్నత ప్రమాణాలతో ఏకలవ్య మోడల్ బాలుర, బాలి కల గురుకుల పాఠశాలను నిర్మించారని, పాఠశాలలో 500 మంది విద్యార్థులు, 23 మంది ఉపాధ్యాయులున్నారన్నారు. విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీయాలని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యా ర్థులు పాల్గొని ప్రతిభను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్డీవో అలివేలు, ఆర్‌సీవో హరిసింగ్, మండల ప్రత్యేకాధికారి సురేష్, ప్రిన్సిపాల్ అజిత్‌కుమార్ సింగ్, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్రప్రసాద్, ఏటీడీవో భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి వివాహిత ఆత్మహత్య


కవిత (ఫైల్)

నెల్లికుదురు, అక్టోబరు 2: కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రామన్నగూడెంలో బుధవారం జరిగింది. ఎస్సై సీహెచ్ రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెం దిన గుగులోత్ కవిత (40) ఆమె భర్త భాస్కర్ మధ్య గత కొంత కాలంగా కుటుంబ కలహాలు నెలకొన్నాయి. దీంతో మనస్తాపం చెందిన ఆమె బుధవారం పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతురాలు తండ్రి బానోత్ బాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుల ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి


సైదులు (ఫైల్)

నెల్లికుదురు, అక్టోబరు 2 : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఇనుగుర్తి మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇనుగుర్తి మండలం లక్ష్మీపురం శివారు కొత్తతండాకు చెందిన బానోత్ సైదులు(28) గత నెల 29న హన్మకొండ నుంచి బీమారంనకు బైక్‌పై వెళుతున్నాడు. ఈ క్రమంలో బీమారం వద్ద ఆటో ఢీ కొట్టడంతో అతడు తీవ్రగాయాలపాల య్యాడు. దీంతో మహబూబాబాద్‌లో ఏరియా ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతునికి భార్య మమత, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఏటీఎం చోరీ కేసులో.. సీన్ రీ కన్‌స్ట్రక్షన్!

బయ్యారం, అక్టోబరు 2 : ఈ ఏడాది ఫిబ్రవరి 18న బయ్యారంలో జరిగిన ఎస్‌బీఐ ఏటీఎం చోరీ ఘటనకు సంబంధించి బుధవారం పోలీసులు నిందితునితో సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేయించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్బీఐ ఏటీఎం చోటీ ఘటనలో మొత్తం నలుగురు నిందితులు పాల్గొనగా.. పోలీసులు ఈ నెల 22న రాజస్థాన్ రాష్ట్రం పలోడి జిల్లాకు చెందిన అబ్దుల్ నబీ, అసంద్దీన్‌లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. అయితే నిందితులు చోరీకి ఎలా పాల్పడారో తెలుసుకునేందుకు పోలీసులు కోర్టు అనుమతితో సీన్ రీ కన్స్ర్కషన్ నిమిత్తం ప్రధాన నిందితుడిని కస్టడికి తీసుకున్నట్లు సమాచారం. అందులో భాగంగా బుధవారం మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు నేతృత్వంలో బయ్యారం సీఐ రవికుమార్, ఎస్సై తిరుపతితో పాటు సిబ్బంది ప్రధాన నిందితునితో సీన్ రీ కన్‌స్ట్రక్షన్ (చోరీకి ఎలా పాల్పడ్డాడు) చేయించినట్లు తెలిసింది. కాగా చోరీకి పాల్పడిన మరో ఇరువురు నిందితులు అబ్‌స్కాండ్‌లో ఉన్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

నెల్లికుదురులో భారీ వర్షం

● రోడ్డుపై కూలిన చెట్లు ● రాకపోకలకు అంతరాయం

నెల్లికుదురు, అక్టోబరు 2: నెల్లికుదురు మండల వ్యాప్తంగా బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గాలి వాన బీభత్సంతో నెల్లికుదురు మహబూబాబాద్ ప్రధాన రోడ్డుపై మునిగలవీడువద్ద చెట్లు కూలడంతో వాహనాల రాకపో కలు నిలిచిపోయాయి. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకోని చెట్లను తొలగించి వాహనరాకపోకలు కొనసాగించారు. సాయంత్రం గాలులతో కూడిన వర్షం రావ డంతో మహిళలు బతుకమ్మ వేడుకలకు అంతరాయం కలిగింది.

ఉపాధి కల్పనే విద్య హెర్బ్స్ లక్ష్యం


మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న శ్యామ్‌ప్రసాద్, శ్రీవిద్య

మరిపెడ, అక్టోబరు 2: ఉపాధి కల్పనే తమ లక్ష్యమని విద్య హెర్బ్స్ లిమిటెడ్ కంపెనీ ఎండీ శ్యామ్‌ప్రసాద్ అన్నారు. బుధవారం ఆ కంపెనీ తరఫున 30మంది మహిళలకు ఆ సంస్థ డైరెక్టర్ శ్రీవిద్యతో కలిసి శ్యామ్‌ప్రసాద్ కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్య హెర్బ్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్‌ను మరిపెడలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడి యువత, నిరుపేదలకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. రైతుల పంటలను కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సైదులు, కాంగ్రెస్ నాయకుడు యుగేంధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘువీర్‌రెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

మహాత్ముడికి ఘన నివాళి


మహబూబాబాద్‌లో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 2: మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గాంధీ జయంతిని పురస్కరించుకుని మహాత్మగాంధీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. తొర్రూరులో చాంబర్ ఆఫ్ కామర్స్, వాసవిక్లబ్, లయన్స్‌క్లబ్, సేవాతరణి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయా కార్యక్రమాల్లో చాంబర్ అధ్యక్షులు మచ్చ సురేష్, గౌరిశంకర్, బిజ్జాల అనిల్, చిదిరాల నవీన్, వాణి, సోమ రాజశేఖర్, సంతోష్ పాల్గొన్నారు.

● పెద్దవంగరలో గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, పూర్ణచందర్, సైదులు, సతీష్, శ్రీనివాస్, మహేష్, రవి, ఉప్పలయ్య, లింగమూర్తి, సుధాకర్, వెంకన్న, పంతులు పాల్గొన్నారు.

● చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లిలో గాంధీ చిత్రపటానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బర్తాపురం కొమురెల్లి, యాకన్న, మేగ్యానాయక్, రాజు, సాయికుమార్, వెంకన్న, నరేష్, వీరాచారి, సిబ్బంది ఆదిబాబు ఉన్నారు.

● మరిపెడ మునిసిపల్‌లో వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో గర్రెపెల్లి వెంకన్న- మంజుల, ఉల్లి విజయ్ -సునీత, వంగేటి భద్రయ్య-సుభద్ర, ఉప్పల నాగేశ్వర్‌రావు, బోనగిరి సురేష్, వంగపల్లి భరత్, ఉల్లి శ్రీనివాస్, వెంపటి వెంకటేశ్వర్లు, నాగభూషణం పాల్గొన్నారు.

● దంతాలపల్లి మండల పరిషత్‌లో ఎంపీడీవో వివేక్రం గాంధీజీ చిత్రపటానికి నివాళుర్పించగా ఎంపీవో పాషా పాల్గొన్నారు.

● నర్సింహులపేట మండల కార్యాలయాలు, జీపీల్లో గాంధీజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీవో మాధవి, ఎంపీవో యాకయ్య, ఎస్సై మాలోతు సురేష్‌నాయక్ పాల్గొన్నారు.

● గార్ల గాంధీపార్కులో గాంధీజీ విగ్రహానికి ఎంపీడీవో మంగమ్మ, కార్యదర్శి కిషన్, కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి కృష్ణగౌడ్, టీపీసీసీ మాజీ సభ్యులు రావూరి వెంకట్రామయ్య, గుండా వెంకటరెడ్డి, శంషాద్‌బేగం, మాలోతు వెంకట్‌లాల్‌లు పూలమాల వేసి నివాళుర్పించారు.

● కురవిలో మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రంగౌడ్, బాలగాని శ్రీనివాస్, అవిరె మోహన్‌రావు, నారాయణ రాజేందర్, ఇస్లావత్ సుధాకర్, బాదావత్ రామునాయక్, బానోత్ తుకారంనాయక్, బాదె వీరభద్రం, మిరియాల లక్ష్మయ్య, బెడద వీరభద్రం, ఆనందం, వీరన్న, వినయ్, శరత్, చిన్న గణేష్‌లు గాంధీ విగ్రహం వద్ద నివాళుర్పించారు.

● కేసముద్రంలో గాంధీ విగ్రహానికి టీపీసీసీ సభ్యులు గుగులోతు దస్రునాయక్, నాయకులు అల్లం నాగేశ్వర్‌రావు, రావుల మురళి, బండారు దయాకర్, ఓలం రమేష్, చిదిరాల వసంతరావు, ఎండి.అయూబ్‌ఖాన్, ఇనుగుర్తిలో కూరెల్లి సతీష్, కొట్టం మహేందర్, తమ్మడపల్లి కుమార్, చిన్నాల కట్టయ్య, సుధీర్ పాల్గొన్నారు.

● సీరోలు తహసీల్ కార్యాలయం, గ్రామపంచాయతీలో తహసీల్దార్ శారద, మన్నెగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సుధాకర్‌లు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు.

● డోర్నకల్ మునిసిపల్,మండలపరిషత్, తహసీల్, పోలీస్‌స్టేషన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీజీ చిత్రపటానికి అధికారులు పూలమాల వేసి నివాళుర్పించారు. ఆయా కార్యక్రమాల్లో చైర్మన్ వాంకుడోతు వీరన్న, వైస్ చైర్మన్ కె.కోటిలింగం, ఎంపీడీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

● కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలిలో గాంధీజీ చిత్రపటానికి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, చల్లా నారాయణరెడ్డి, మొగిలి, రమేష్, మధుసూదన్‌రెడ్డి, బాలరాజు, సమ్మయ్య, వేణు, సతీష్‌కుమార్, గోపి పాల్గొన్నారు.

● నెల్లికుదురులో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గాంధీచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్, ఎడ్ల యాదవరెడ్డి, హెచ్.వెంకటేశ్వర్లు, కాసం లక్ష్మారెడ్డి, గుగులోతు బాలాజీనాయక్, మౌనేందర్, పులి వెంకన్న, రత్నపరం యాకయ్య, వరిపెల్లి పూర్ణచందర్, రావుల సతీష్ పాల్గొన్నారు.

● గూడూరు తహసీల్‌లో తహసీల్దార్ ఎస్.శ్వేత, డిప్యూటీ తహసీల్దార్ కోమల, ఆర్ఐ మల్లయ్య, మండల పరిషత్‌లో ఎంపీడీవో వీరస్వామి, ఎంపీవో సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించగా సంఘం మండల అధ్యక్షులు కొండూరు ఉమామహేశ్వర్, మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, అరవింద విద్యాసంస్థల కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్, దేసు నరేష్, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లిజీపీలో గాంధీ చిత్రపటం వద్ద నివాళుర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు


కొత్తగూడలో గాంధీచిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


తొర్రూరు మునిసిపల్ కేంద్రంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చాంబర్‌ప్రతినిధులు


జిల్లాప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గాంధీ చిత్రపటం వద్ద నివాళుర్పిస్తున్న ఆస్పత్రి సీఎస్ఆర్ఎంవో డాక్టర్ బానోత్ జగదీష్

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి


కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీపాల్‌రెడ్డి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 2: ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్-తెలంగాణ స్టేట్ (పీఆర్టీయూ-టీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్‌లోని బాలాజీ గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించిన సంఘం జిల్లాశాఖ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పీఆర్సీలలో మంచి ఫిట్‌మెంట్ ఇప్పించడానికి సంఘం కృషి చేసిందని, ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో 30 వేల మంది, పదోన్నతుల్లో 20 వేల మంది ఉపాధ్యాయులకు లబ్ధిచేకూరిందంటే సంఘం కృషి వల్లనే అని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలు, మంచి ఫిట్‌మెంట్‌లో పీఆర్సీ త్వరలో ఇప్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ, నాయకులు తిరుపతిరెడ్డి, శ్రీహరి, రవీందర్‌రెడ్డి, అబ్దుల్ గఫార్, యాకూబ్‌రెడ్డి, శ్రీరంగం, మహిపాల్ రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, మురళీధరస్వామి, గీత, ఉమాదేవి, శ్రీదర్, హల్యా నాయక్, రామ్మూర్తి, గాయత్రి, యాకయ్య, వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, సుజాత, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

కుల వివక్ష నిర్మూలనకు కేవీపీఎస్ ఆవిర్భావం

మహబూబాబాద్‌టౌన్, అక్టోబరు 2 : సమాజంలో కులవివక్ష నిర్మూలనకై కుల వివక్ష వ్యతిరేక సంఘం (కేవీపీఎస్) ఆవిర్భవించిందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంమూర్తి మాట్లాడుతూ దళితులపై దాడులు ఎక్కువయ్యాని, వాటిని అరికట్టడానికి కేవీపీఎస్ నిరంతరం పోరాడుతుందన్నారు. దళితుల అభివృద్ధి కోసం పాలకులు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చీపరి యాకయ్య, అలువాల ఆనంద్, మందుల మహేందర్, మచ్చ వెంకన్న, సురేంద్రనాద్, ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

● తొర్రూరు: దేశంలో కుల వివక్షను అంతం చేయడం కేవీపీఎస్ లక్ష్యమని ఆ సంఘం జిల్లా కార్యదర్శి డొనుక దర్గయ్య అన్నారు. కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం అధ్యక్షుడు వేర్పుల మహేష్ అధ్యక్షతన జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేర్పుల మహేందర్, ప్రతాప్, వెంకన్న, బాలాజీ, నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

● మరిపెడ రూరల్: సామాజిక ఉద్యమాల రథసారధి కేవీపీఎస్ అని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జిన్న లచ్చయ్య అన్నారు. బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం, వెంకంపాడు, గాలివారిగూడెం, ఎడ్జర్ల తదితర గ్రామాల్లో కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మల్లెపాక విజయ్, తప్పెట్ల విజయ్, రమేష్, వెంకటేష్, వికాస్, స్వామి, చింతా వెంకటేష్, జినక సైదులు, ఎర్ర వెంకన్న, జిన్న ప్రసాద్, రామ్మూర్తి పాల్గొన్నారు.

లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి


మహబూబాబాద్ లాల్‌బహదూర్ శాస్త్రి ఫ్లెక్సీ వద్ద నివాళులర్పిస్తున్న నేతాజీ సేవా సమితి బాధ్యులు

మహబూబాబాద్‌టౌన్, అక్టోబరు 2 :మానుకోటలో నేతాజీసేవా సమితి ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. బుధవారం స్థానిక అమ రవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ జై జైవాన్.. జై కిసాన్... అనే నినాదంతో సైనికులు, రైతులను ప్రోత్సహించిన మొదటి వ్యక్తి లాల్‌బహదూర్ శాస్త్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకారపు విశ్వనాదం, వివేక్, లక్ష్మణ్, రోహిత్, రంగాధర్, లక్ష్మీనారయణ, బొవిరిశెట్టి రామకృష్ణ, నాగేందర్, కిర్తన రెడ్డి, శోభన్‌బాబు, వెంకటయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల పోస్టర్ ఆవిష్కరణ


కరాటే పోటీల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 2: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నవంబరు17న మానుకోట కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జరుపతలపెట్టిన రాష్ట్రస్థాయి షోటోకాల్ కరాటే పోస్టర్‌ను స్థానిక గాంధీ పార్కులో బుధవారం ఎమ్మెల్యే భుక్య మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే పోటీలు స్వీయరక్షణ కోసం దోహదపడుతోందని చెప్పారు. విద్యార్థి దశ నుంచే కరాటే నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమలో మున్సిపాల్ చైర్మన్ రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నెని వెంకన్న, ఘణపురపు అంజయ్య, లక్ష్మీనారాయణ, అజయ్‌సారధి రెడ్డి, కరాటే మాస్టర్ ఈరునాయక్ పాల్గొన్నారు.

ఫూట్‌బాల్‌పోటీల్లో ప్రతిభ

డోర్నకల్, అక్టోబరు 2 :డోర్నకల్ జడ్పీ హైస్కూల్లో పదో తరగతి విద్యనభ్యసి స్తున్న అశిష్‌రాజ్ ఎస్‌జీఎఫ్ఐ ఫూట్‌బాల్ క్రీడల్లో సత్తా చాటి ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్-19 జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం బండి నరసింహారావు, పీఈటీ రవికుమార్‌లు తెలిపారు. గత 27న వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఫూట్‌బాల్ క్రీడల్లో అశిష్‌రాజ్ ప్రతిభ కనబరచడంతో జిల్లా జట్టుకు ఎంపికైనట్లు చెప్పారు. ఆశిష్‌రాజ్ ఈ నెల 5,6,7 తేదీల్లో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో నిర్వహించే క్రీడల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పిరెడ్డి, శంకర్, సోమనబోయిన శ్రీనివాస్, గ్రేస్, కృపాకాంత, వసంతరాణి, అమీనాబి, సమిత, కమల, దమయంతి, సీతారాములు పాల్గొన్నారు.

స్వశక్తితో యువత ఆర్థికంగా ఎదగాలి

మరిపెడ, అక్టోబరు 2: స్వశక్తితో యువత ఆర్థికంగా ఎదగాలని కిసాన్ పరివార్ సంస్థ ప్రత్యేక కృషి చేస్తోందని ఆ సంస్థ అధినేత భూపాల్‌నాయక్ అన్నారు. బుధవారం ఆయన మరిపెడ విశ్రాంతి భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. కిసాన్ పరివార్ సంస్థ రైతు, యువతను ఎంచుకొని వారి శ్రేయస్సు కోసం పని చేస్తున్నామన్నారు. ప్రభుత్వాలు ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. అనంతరం పట్టణం లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూపాల్‌నాయక్ వెంట సీనియర్ జర్నలిస్ట్ డీవైగిరి, ఆ సంస్థ మండల కోఆర్డినేటర్లు కే వెంకటేశ్వర్లు, ఎడెల్లి వెంకన్న, విష్ణు, రామ్మూర్తి, శంకర్‌నాయక్, రవి, శివనాయక్ పాల్గొన్నారు.

డీఎస్సీకి ఎంపికైన వినోద్

మరిపెడ, అక్టోబరు 2: ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో పేదింటి గిరిజన బిడ్డ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాడు. మండలంలోని జర్పులతండాకు చెందిన జర్పుల వినోద్ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి తల్లి సంరక్షణలో పెరిగాడు. కష్టపడి చదివి ఎస్టీ కేటగిరి జిల్లా స్థాయిలో 5వ ర్యాంక్ సాధించాడు. స్నేహితులు, బంధువులు వినోద్‌ను అభినందించారు.

కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం

తొర్రూరు, అక్టోబరు 2: కార్మికుల హక్కుల కోసం ఐఎఫ్‌టీయూ నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలో ఐఎఫ్‌టీయూను టీయూసీఐలో విలీనం చేస్తున్నామని ఈనెల 20న హైదరాబాద్‌లో జరిగే విలీన సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. లక్ష మంది కార్మికుల సభ్యత్వం ఉన్న ఐఎఫ్‌టీయూ కార్మికుల కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి టీయూసీఐలో విలీనం అవుతుందన్నారు. విలీన సభకు కార్మికులు, సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఈకార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మంగళపల్లి ప్రసాద్, పుల్లయ్య, లక్ష్మయ్య, అనుబంధ సంఘాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

శాఖలు ఏర్పాటు జాప్యానికి బీఆర్ఎస్సే కారణం

కేసముద్రం, అక్టోబరు 2 : ఇనుగుర్తి మండలంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు కాకపోవడానికి బీఆర్ఎస్ నాయకులే కారణమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్ ఆరోపించారు. ఇనుగుర్తి మండల పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలం కోసం అన్ని వర్గాల ప్రజలు నిర్వహించిన ఉద్యమంతో వేరే దారిలేక అప్పటి ప్రభుత్వం మండలాన్ని ప్రకటించిందని తెలిపారు. బీఆర్ఎస్‌తోనే మండలం వచ్చిందని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ చెప్పడం ఇనుగుర్తి మండల ప్రజా ఉద్యమాన్ని అవమానించినట్లేనని అన్నారు. మండల కార్యాలయాలు ఏర్పాటు చేయకపోవడానికి సాంకేతిక అడ్డంకులు సృష్టించిన బీఆర్ఎస్ నాయకులే పరోక్ష కారణమని అన్నారు. ఎమ్మెల్యే మురళీనాయక్ చొరవతో మండలానికి ఈజీఎస్‌లో రూ.1కోటి మంజూరు చేశారని, త్వరలోనే సాంకేతిక అడ్డంకులు తొలగిన అనంతరం, అన్ని శాఖలు ఒకే చోట ఉండే విధంగా ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తారని తెలిపారు. సమావేశంలో డీసీసీ కార్యదర్శి చిన్నాల కట్టయ్య, కొట్టం మహేందర్, తమ్మడపల్లి కుమార్, వల్లంల మురళి, నాగెల్లి సుధీర్, రాము, రవీందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారిని తొలగించాలని తీర్మానం

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 2 :మహబూబాబాద్ మండలం ఇస్లావత్‌తండ (ఎస్) ప్రత్యేక అధికారి ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాజశేఖర్‌ను తొలగించాలని గ్రామసభలో బుధవారం ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఆ తీర్మాన పత్రాన్ని ఎంపీడీవో రఘుపతిరెడ్డికి అందించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ... ప్రత్యేక అధికారుల పాలన 8 నెలలు కావస్తున్నప్పటికీ ఏ ఒక్కరోజు కూడా తమ గ్రామంలో గ్రామసభ నిర్వహించలేదని, సమస్యలను పట్టించుకోవడం లేదని చెప్పారు. అతన్ని వెంటనే ప్రత్యేక అధికారి పాలన నుంచి తొలగించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

లైన్‌మెన్‌ను సన్మానించిన అధికారులు

కేసముద్రం, అక్టోబరు 2 : ఇనుగుర్తిలో గతనెల 2న భారీ వర్షాలు కురిసిన సమయంలో 12 గంటల్లో విద్యుత్ పునరుద్ధరణ చేసి విశిష్ట సేవలందించిన విద్యుత్ లైన్‌మెన్ మలిశెట్టి యశ్వంత్‌ను మండల ప్రత్యేకాధికారి కృష్ణవేణి, గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీవో హరిప్రసాద్‌లు స్థానిక రైతు వేదికలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి, తమ్మడపల్లి కుమార్, పింగిళి శ్రీనివాస్, కార్యదర్శి లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా మొదలైన బతుకమ్మ వేడుకలు


కేసముద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

తొర్రూరు, అక్టోబరు 2: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ వేడుకలు బుధవారం పట్టణ కేంద్రంలో మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం కురిసిన వర్షానికి కొంత ఇబ్బందిపడ్డారు. మహిళలు ఒకేచోట చేరి కోలాటం ఆడుతూ బతుకమ్మ పాటలు పాడారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని మైత్రి వెల్ఫేర్ సొసైటీ, బీరప్ప నగర్, వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో పెద్ద బతుకమ్మలను తయారు చేశారు.

● కేసముద్రం : కేసముద్రం స్టేషన్ శ్రీరామమందిరం, ఆర్యవైశ్యభవన్‌లో, కేసముద్రం విలేజీ, ఉప్పరపల్లి, కల్వల, కోరుకొండపల్లి, అర్పనపల్లి, కాట్రపల్లి, పెనుగొండ, ఇనుగుర్తి, కోమటిపల్లి తదితర గ్రామాల్లో చెరువుల వద్ద బతుకమ్మను ఆడారు. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీల ఆధ్వ ర్యంలో సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

● గూడూరు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని చెరువులు, దేవాలయాల వద్ద బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. బొల్లెపల్లిలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో మాజీ ఎంపీపీ బానోత్ సుజాతమోతీలాల్ పాల్గొన్నారు.

● కురవి: తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మను తొలిరోజు మహిళలు ఘనంగా జరుపుకున్నారు. సాయంత్రం బతుకమ్మ సమయానికి భారీ వర్షం వచ్చినప్పటికీ చెరువు వద్ద బతుకమ్మ ఆడాల్సిన మహిళలు వర్షంలోనే వీరభద్రస్వామి ఆలయానికి చేరుకుని బతుకమ్మ ఆడారు. బతుకమ్మ పాటలు పాడిన అనంతరం ఆలయంలోనే బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఆలయ అధికారులు బతుకమ్మ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.


కురవిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కొత్తగూడలో బతుకమ్మలతో వెళ్తున్న యువతులు, మహిళలు


బతుకమ్మలతో యువతులు


జిల్లా కేంద్రంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు